


# దేవుడు – గుణ లక్షణాలు

**మూలవాక్యము:– నిర్గమ 3:13–15**

అందుకు దేవుడు – **“నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను”** అని మోషేతో చెప్పెను. మరియు ఆయన – ఉండునను వాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను.

దేవుడు (లేదా) ప్రభువు ఎవరు అనే ప్రశ్న చుట్టు ప్రపంచం తిరుగుతుంది. ఈ రోజు ఎటు చూసిన దేవుడని చెక్కబడిన విగ్రహములు దేవతలని చెక్కబడిన విగ్రహములు చూస్తున్నాం. దేవుడు అనేది పుంలింగము చూచించే పదము అంటే దేవుడు ఖచ్చితముగా పురుషుడై యుండాలి.అయితే మరి ఈ దేవుడు పేరు ఏమి ఎవరికి మనము దేవుడు అన్న అర్హత ఇవ్వాలి? అనే ప్రశ్నలు వేసుకుంటే దేవునికి ఖచ్చితంగా కొన్ని ప్రాముఖ్యమైన లక్షణాలు ఉండాలి. అవి మానవునికి అతీతముగా ఉండాలి.

**ఉదా:– 1. దేవుడు సృష్టిని సృష్టించగలగాలి.**

**2. ఆది – అంతము ఆయన చేతిలో ఉండాలి.**

3. మోక్షాన్ని (పరలోకాన్ని) ప్రసాదించగలగాలి.....**మొదలగునవి.**

ఈలాగున పై లక్షణాలన్ని కలిగిన ఏకైక దేవుడు... మన దేవుడు ఆయన పేరు “యెహోవా” “యావే” అంత్య దినములలో ఈ నామాన్ని ప్రపంచమంతా తెలుసుకుంటారు.

ఆ నామము అన్నిటి కన్నా పై నామము, ఉన్నతమైన నామము. ఆయన నామము యెదుట ప్రతి మోకాలు వంగును. యావేకి కలిగిన లక్షణాలను బట్టి చేసిన కార్యములను బట్టి ప్రజలు కొన్ని వేల పేర్లతో పిలుచుకుంటారు. వాటిలో కొన్నిటిని గూర్చి మనము ధ్యానిద్దాం.

**1. స్వయంభవుడు:– యెష 43:10**

మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయననని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడు ను నాకు సాక్షులై నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు. నా తరువాత ఏ దేవుడు నుండడు.

**2. పరిశుద్ధుడు :– లేవి 11:44**

నేను మా దేవుడైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేని వలనను మిమ్మును మీరు అపవిత్ర పరచుకొనకూడదు.

**3. సర్వశక్తిమంతుడు:– ఆది 17:1**

అబ్రాము తొంబదితొమ్మిది యేండ్ల వాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై నేను సర్వ శక్తి గల దేవుడు ను ; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము.

**4. అనంత జ్ఞాని:- 1సమూ 2:3**

యెహోవా అనంత జ్ఞానియగు దేవుడు అయనే క్రియలను పరీక్షించువాడు ఇకను అంత గర్వముగా మాటలాడకుడి గర్వపు మాటలు మీ నోట రానియ్యకుడి.

**5. నిత్యుడగు దేవుడు:- యెష 40:28**

నీకు తెలియలేదా? నీవు వినలేదా? భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు ఆయన సొమ్మసిల్లడు ఆలయడు ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము.

**6. ఆది అంతమునై ఉన్నవాడు:- ప్రక 22:13**

నేనే ఆల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటి వాడను, ఆది అంతమునై యున్నాను.

**7. సర్వ వ్యాపియైన దేవుడు (అంతటను వ్యాపించి యున్నవాడు):- ఎఫెసీ 4:6**

అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్న వాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు.

8. మృత్యుంజయుడు(మరణాన్ని గెలిచినవాడు) : **లూకా 24:5,6**

**వారు భయపడి ముఖములను నేల మోపి యుండగా వీరు సజీవుడైన వానిని మీ రెందుకు మృతులలో వెదుకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు ఆయన లేచియున్నాడు.**

**9.అగోచరుడు : యోబు 37:23**

**సర్వశక్తుడగు దేవుడు మహత్యముగల వాడు. ఆయన మనకు అగోచరుడు. న్యాయమును నీతిని ఆయన ఏమాత్రమును చెరుపడు. అందువలన నరులు ఆయనయందు భయభక్తులు కలిగియుందురు.**

**10.అక్షయుడు : 1తిమెతి 1:17**

**సకలయుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక.**

**11.అదృశ్యుడు: 1తిమెతి 1:17**

**సకలయుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక.**

**ముగింపు:-**

అన్నిటి కన్నా పై నామము, ఉన్నతమైన నామము, అనంతజ్ఞానియు, అనంత శక్తి కలిగిన ఆ నామములో మనకు రక్షణ దయ చేసి పరలోక రాజ్యన్ని ప్రసాదించిన ఆ నామమును స్తుతిద్దాం... ఆరాధిద్దాం... మహిమపరుద్దాం....ప్రకటిద్దాం,ప్రచురపరచుదాం.

**సమస్త మహిమ, ఘనత, ప్రభావములు ఆయన నామమునకే చెల్లును గాక. ఆమేన్. ఆమేన్. ఆమేన్....**